## రాబోవు చిత్రములు:

| | | |
|---|---|---|
| R. పద్మనాభన్‌గారి | - | అదృష్టదీపం |
| ప్రతిభావారి | - | స్వప్నసుందరి |
| భరణివారి | - | లైలామజ్నూ (తెలుగు) |
| బి. ఏ. సుబ్బారావుగారి | - | పల్లెటూరిపిల్ల |
| శోభనాచలవారి | - | ఆశాలత |
| ,, | - | తిలోత్తమ |
| స్వర్ణమాలవారి | - | సువర్ణమాల |
| జూపిటర్ వారి | - | వేలైకారి (దాసీకన్య) |

*—: Distributors :—*

**POORNA PICTURES OFFICES**

VIZAGAPATAM - VIJAYAVADA - GUNTAGAL

CHITTOOR - SECUNDERABAD MADRAS



R. పద్మనాభన్ ప్రొడక్షన్స్ వారి,

# రక్తరేఖ

భానుమతి...అంజలిదేవి....నాగేశ్వరరావు...శివరావు...

డైరెక్షన్.. R. పద్మనాభన్.

ఆశ్చర్యం కల్గిస్తుంది - దేశదేశాలూ వెతికిస్తారు. దూరదర్శికూడా వెళతాడు.

చిత్ర, ఏవిధానా సుధాకరుడు లొంగనందువల్ల ప్రతీ శుక్రవారం అతన్ని కలావతి దగ్గరకు పంపడానికి ఒప్పుకొని, తన రహస్యాన్ని వెల్లడిచేస్తే తలపగిలి చచ్చిపోతావనే నియమంతో కలావతీ మందిరం చేరుస్తుంది- ఇలా రెండు వారాలు జరుగుతాయి-మూడవవారం పంపడం మానివేస్తుంది.

కలావతి గర్భవతి అవుతుంది-తండ్రి ఆమె సౌశీల్యాన్ని శంకిస్తాడు- కలావతి రహస్యంగా యిల్లు విడిచి భర్తను వెతకడానికి పోతుంది.

వెతకబోయిన దూరదర్శి, అరణ్యంలో కోయవాళ్లకు చిక్కి, మంత్రగానిగా నటించి, కోయరాజును మెప్పిస్తాడు - కోయరాజు బలవంతంగా తనకూతుర్ని దూరదర్శికి పెళ్ళిచేస్తాడు. తనకీ పెళ్ళి యిష్టంలేకపోవడంవల్ల ఉపాయంగా తప్పించుకు పోతాడు.

అడవిలో కలావతి కోయవాళ్లకు పట్టుబడుతుంది - యుక్తిగా తప్పించుకొని, బైటపడి మగవేషంతో భర్తను వెతుక్కుంటూ, మయూరపట్నం చేరుకొంటుంది - ఆ పట్టపు రాకుమార్తె చంద్రిక, మగవేషంలో వున్న కలావతిని చూచి, ప్రేమించి, పెళ్ళిచేసుకుంటుంది- తరువాత గర్భవతిగావున్న కలావతిని స్త్రీయని తెలుసుకొని, రక్షిస్తానని అభయమిస్తుంది - తీర్థయాత్రల నెపంతో చంద్రిక తండ్రి దగ్గర శలవు తీసుకొని దేశాంతరం వెళ్ళి కలావతికి పురుడు పోయిస్తుంది - కలావతికి మగశిశువు కలుగుతాడు.

అక్కడ దేవకన్య చిత్ర ఏవిధానా సుధాకరుడు తనకు లొంగకపోవడంవల్ల, విసిగి అతన్ని శిలా విగ్రహంగా మార్చి, ప్రస్తుతం కలావతీ చంద్రికలున్న మందిరం ముందు పారవేస్తుంది.

కలావతి తన భర్త శిలావిగ్రహాన్ని చూచి, దుఃఖిస్తూ, మార్కండేయమహర్షి ప్రసాదించిన రక్షరేఖను విసిరి పారవేస్తుంది - మహర్షి ప్రత్యక్షమై, దివ్యదృష్టివల్ల, దేవకన్యచేసిన దురాగతమంతా గ్రహించి, సుధాకరుణ్ణి బ్రతికిస్తాడు - చిత్రను పిశాచిగా శపిస్తాడు- కష్టాలు గడిచి కలావతీ సుధాకరులు సుఖంగా వుంటారు.

★

# పాటలు



## 1. సంక్రాంతి వినోదాలు :

పండగ పొంగళ్లు గంగమ్మా । పాలవెల్లి పొంగళ్లు ॥పం॥
కమ్మ పాయసాలూ పొంగే ఆరగింపు గంగమ్మ తల్లీ ॥పం॥
తేనియచిలికే చెరుకు । మాలో చేలో పండిన చెరుకు
బలే తీపిగల చెరుకు । యీయిలలో దొరకని సరుకూ !
యిది కరకరలాడుచు । నోరూరించే
కండ చక్కెరల చెరుకు॥
భారతమాతా గోమాతా । పంచ ఖండాల బ్రతుకు
పశు పతికి బసవణ్ణి, భారతమాతా । యిచ్చింది
భరత మాత । గోమాతా॥

పురు : ఈడూ జోడూ మనకు
స్త్రీ : బావా పెళ్ళాడ్తావా ?
పురు : రాట మొడుకుతావా, అంకులరాట మెక్కుతావా ?
స్త్రీ : రాటమె వాడికి । ఏటికి యేడు జోడు పంచెలు । యిస్తారా॥

జయ జయ మార్కండేయా । జయ
సురముని గేయ, నమస్తే ॥జయ॥
బ్రహ్మలు మారిన । ప్రళయములెన్నో
పరికించిన అజరామర కాయ
పాలకడలిలో పాపవెన్నుని
జోలపాడి లాలించిన ధన్యా॥ ॥జయ॥

## 2. సుధాకర :

రామనామ సంకీర్తనమే । రక్తి భుక్తి జీవన్ముక్తి॥ ॥రామ॥



రామనామ జపమే। సుమనో రంజనంబురా॥ ॥రామ॥

నామకుసుమ పూజచేసీ శ్రీమహేశ్వరీ తరియించె
ప్రేమసుధా సారము చిలికీ కామితార్థముల నొసగే
తపో యజ్ఞ దానాదులచే। తరముగాని బ్రహ్మపదవి
మనసునిల్పి రామాయని లో మనన జేసినంత నే దొరికే॥ ॥రామ॥

శబరి యే తపంబుచేసే గుహుడు యేమి జపముజేసే
శరణమన్న మాత్రనకాదే విభీషణుడు తా తరియించె
రామనామ జపమే । సుమనో । రంజనంబురా ।
రామరామ శ్రీరఘురామా రామరామ సీతారామా॥

## 3. చిత్ర - రాగమాలిక :

కమలదళ లోచనా । భవతరణా॥ ॥క॥

కామితఫలదాతవే । శ్రీ రమణా॥ ॥క॥
నిగమములనుగొన్న । నీచు సోమకు ద్రుంచి
జగముల నేలిన । మీనావతారా॥ ॥క॥

పాలకడలి మధియింపగ । మంధర
శైలము మోసిన । కూర్మావతారా॥ ॥క॥

భూరమణీమణీ । ఆపద తొలగింప
కనకాక్షు బోరిగొన్న । బాహుబల
సాహస । వరహావతారా॥ ॥క॥

ప్రహ్లాదు కరుణింపగా దేవా । కనక కశ్యపు ద్రుంప స్తంభమున
వెలువడిన నరసింహ అవతారా॥ ॥క॥

బలిగర్వ మడగింప వటురూపివై తాపసుల ।
దేవతల కాపాడినావే విక్రమదీప । వామనరూపా॥ ॥క॥

ఇల క్షత్రకుల నాశ మొనరింపగా
దుర్మద క్షత్రకుల నాశ మొనరింపగా



అవని జమ దగ్ని । తనయుండవై
జన్మించి। నుతిగొన్న గుణధామ భార్గవరామా॥
పితృవాక్య పరిపాలకా ।
రఘుకుల సోమా శ్రీరామా ।
దశరథరామా । దానవభీమా ।
శ్రిత విహిత కల్యాణ సీతారామా ॥
చిన్నారి మోవిని । పిల్లనగ్రోవి । సిగపై పింఛము చెలువలర
గజ్జెలు । అందెలు ఘల్లనిమ్రోయా । ముజ్జగములు మురియా ।
ఆడితివి । పాడితివి గద ।
గోకుల బాలుడవై కృష్ణా । కృష్ణా । కృష్ణా॥

## 4. దూరదర్శి :

బలే పిల్ల చూశానమ్మా॥ ॥బలే॥
పిల్లంటే పిల్లకాదూ । లోకంలో పిల్లలంతా ।
బలాదూరు దానిముందూ । బలాదూరుగా॥
ఇట్టే నను చూడగానే । అట్టే అది నిలచిపోయే
గట్టిగా నను వలచిందమ్మా వొట్టేసి చెబుతున్నాను॥ ॥బలే॥
మాయదారిదాన్ని చూచి మారుబారి చిక్కేనమ్మా
ఊరుకోర । పాడుమదనా ఓపలేర నీ బాణాలకు
"యక్షిణీ"ట్ట దానిపేరు లక్ష్యమే నామీదనమ్మ
దృష్టినాకు సోకిందేమో "రక్షరేఖ" కట్టావమ్మా॥ ॥బలే॥

## 5. మంత్రవాది :

యాహి । ఆయాహి । ఆయాహి । వీరహనుమాన్ ॥యాహి॥
లంకాపురమును కాల్చిన ధీరా
దుర్మదరాక్షస కుల సంహారా । సంజీవాచల । సాగరశూరా ।
ఆంజనేయ వీరాంజనేయ । జయ ॥యాహి॥
ప్రభువులలోకి రాజసింహుడు పక్షులలోకి । గరుత్మంతుడు
పట్టభద్రులండీ । యీ మహిలో । పట్టభద్రులండీ



ఖంఖంఖం ఖగములలోకి
గగ గగ గం గం గరుత్మంతుడే । పట్టభద్రులండీ
ఆరెరెరెరెరెరె । మింటదిరుగు మిడిమేలపు
దెయ్యం ! వెంటబడియె మన గరుటామంతుని
పెంటి గరుడి కాడబాపినదండోయ్
తుంటరిదది జగడాలమారిది ॥యాహి॥

మారయ మారయ । మర్దయ మర్దయ ।
చూర్ణయ చూర్ణయ । గరుత్మంతుడా
మాయ దయ్యమును మారణసేయుము
వీర శూర ధీర । విహగరాజా ॥యాహి॥

**6. చిత్ర :**

రావోయీ । రావోయీ రావోయీ । మనోజా ।
జాలమేల । మేలమిదేలా । రావోయీ॥
ప్రేమించి । వరించి । కామించి ! తరింప
కోరినారా । నేమనసారా । ఏలారా ?॥
యిదె నామోము గోము । గనుంగొన
మనంబులో శంక ఏలరా రారా రాజా । సుందర।
నేనీదాననురా । వినరా । కనరా । వైరంబేరా॥
యిటు చూడవోయి । నా చూపూ
నా మూపూ । నా వేణీ । నా బాణీ
యిదెరా । నా సౌఖ్యము నీదేరా॥

**7. కలావతి :**

నీవులేని నా జీవితమే । వృధా । వృధా ।
సుధా అఅఅ । జీవితమే వృధా ॥నీవు॥
ననుబాసి పోవగానే । కనుపాప వెలుగుమాసే
వగతో కృశింపనాయె జగమే శూన్యమాయె
సుధా అఅఅ । జీవితమే వృధా ॥నీవు॥



పతిబాసిన చానా శృతి విహీనమైన వీణా
ఆశలోడి నా బ్రతుకేఅంతులేని బాధలకూ ॥నీవు॥

**8. చిత్ర – సుధాకర :**

చిత్ర: అహాహాహా! అహాహాహా! అహాహాహా!
ఓ, ఓహో, రాజసుకుమారా ।
మారసుకుమారా ॥ఓ॥
రావోయీ, నీ సోయగమునకు । అంజలిగైకొనవోయీ ।
కుసుమాంజలి గైకొనవోయీ ॥ఓ॥
సుధా: వగలమారివే । సురనారీ । నీ నగవులకిడె జోహారే
చిత్ర: అలుక ఏలనోయీ । సామీ పలుక వేలనోయీ । (ఏదీ)
కిలకిల నవ్వగదోయీ, నా
వలపున కది పదివేలోయీ । అహాహాహా ॥ఓ॥
సుధా: నగవుపాలుచేసితివే నా గతి అగచాట్లకు గురిచేసితివే
ఝుమ్మని విరివిరిపై వ్రాలే భ్రిమ్మరి తుమ్మెద నేగానే
చిత్ర: వలవంతలు పడకోయీ । నా వలపంతయు నీదోయీ ॥రాజ॥

**9. దూరదర్శి :**

చలోరే రంగణా ఘోడా ॥ఛల్ ఛలోరే॥
ఆకాశంలో ఎగిరే ఘోడా ॥ఛలో॥

మూడడుగులు ముందుకు వేస్తే
ఆరడుగులు వెనక్కు వేస్తావ్
దాణాకైతే ధవుడాయిస్తావ్ । ఏంచేసేదే నీతో ।
నే నేంచేసేదే నీతో ॥చలోరే॥

నన్నూ నీవే మోస్తావా నిన్నే నేనే మోయాలా
యిచ్చిన తండ్రీ చచ్చిపోయినా నీవు చావక బ్రతికావే
ఉన్నచోటనే వుంటే యింకా ఎన్నటికే నేచేరేది



యిక్కడ నా గతి ఏంకావాలి ఏదీ గతీ నాథా
(నీలాంటి గుర్రం దొరకడం) తొలినే
జేసిన పూజాఫలము॥

10. కలావతి :

మాణిక్యామల వీణాపాణీ
మధుర మధుర దివ్యామృత వాణీ
మధుకర మంజుల వేణీ మాహేశ్వరీ । భవానీ
కాతర్యం బాదవెన్
మనంబు బహుధా కల్లోల వారాన్నిధి
స్రోతలమై సుడివారె
అంధతమ సంబుల్ గ్రమ్మె
చుక్కానియును । చేతన్ గోల్పడే
యీ వియోగ జలధిన్ । చేయూతవై
ఓ జగన్మాతా । నన్ దరిజేర్పవా
విభుని క్రన్నన్ నాకు చేకూర్చవా ?

11. దూరదర్శి – కోయపిల్ల – కోరస్ :

కోరస్: సేయిసేయి కల్వకోరా । సిన్నోరి అల్లుడా ॥సేయి॥
సిలకలాంటి సిన్నదిరా । సెంగు ముడైరా ॥సేయి॥
కోయపిల్ల: ఓహో...
సక్కని సుక్కను నేనుగానా । నీవు
సుక్కల్లో సూరీడివిగావా ఓమామా
దూర: ఓలమ్మో ఎవరనుకొన్నావోలె అమ్మో
పులిననుకో । మగ పులిననుకో
వీరుణ్ణి । మరి ధీరుణ్ణి । యీ గుర్రంతోను
కొలవలన్నీ । దాటించి । నే దూకిస్తా । (టక టక టక టక)
చూడవే నా తడాఖా



బాణాకర్ర తిప్పానంటే । భర్ భర్ భర్ ।
చేడీగీడీ పట్టానంటే । ఛర్ ఛర్ ఛర్
కో. పిల్ల: ఓ మామోయ్ !
ఓ మామ గుండె ఝల్లుమందిరా,
సేదుకోర సేతుల్లో నావన్నె కాడ
దూర: ఒలె మామాలేదు, గీమాలేదు, పట్టాకత్తి పట్టానంటే
బార్ బార్ బార్ । చూడవే నా తడాఖా
కోరస్: సుక్కలాంటి సిన్నదిరా మామా !
నీ పక్కనుంటె సక్కగుంది మామా
కో. పిల్ల: కత్తీ గిత్తీ పట్టబోకు మామా । నీ
కత్తితోనె సంపుతారు మామా అయ్యయ్యో ! ఓమామా !
దూర: నాకెవ్వరి భయము యిక లేదే
మరి నీ భయమే । అబ్బ నీ భయమే
అమ్మో నీ భయమే । బాబోయ్ నీ భయమే
కో. పిల్ల: నే దెయ్యంగాను, భూతంగాను
బూచిగాను, బుగ్గిగాను ఏలుకోరా । ఓమామా॥

12. కలావతి (రాగమాలిక)

అభయము నీవేగా । శార్వాణీ ॥అ॥
త్రి భువన కల్యాణీ । నాకిక ॥అ॥
పేదకు పెన్నిధ వోలే నీ సన్నిధి నా కొదవే । జననీ
దీపికవై । చీకటిలో ఆపద బాపగ అరుదెంచినావ ॥అ॥
కామేశ్వరీ నీ చెంతజేర కామితార్థములు । చేకూరవే । కామేశ్వరీ
తిరిపెమె బ్రతుకా । త్రిపురారి । సదా
నీ కరమంది పరమేశుడే । తానాయె ॥కా॥

కరుణింపవే మాతా కరుణామయీ । భవానీ । కరుణింపవే
నిరాధారనే నాపై పరాకేలనే జగదంబా । కరుణింపవే॥

**13.** చంద్రిక :

బిడియమా మనలో ప్రియతమా । సఖా
బిగువు చాలు నాతో నిదిసరసమా ॥బిడి॥
మదిలో కోరికతీరా । నామనోహరా వినోదింపరాదా ॥బిడి॥

మేలములేలా । పాలకు కరవా
గైకొనువేలాయీ । ప్రియా కమ్మనివోయీ ।
పూరీ, తనువున కిది బలకారీ
వలకారికి । సహకారీ ।
కోవా, జావా, లాడూ, గులాబ్ జాం, జిలేబీ, కీరూ,
చవులూరు, నోరూరు జహంగీరు,
కిచిడీలు, పకోడీలు
హాయి హాయి । యీ మిఠాయి
ఆరగించవోయి ప్రియా ॥బిడి॥

ఆకు మడిచి యిమ్మనరాదా
వాదా, అడుగులొత్త రమ్మనరాదా
వీవన వీచెదనా । నీ సేవనకే తగనా ॥బిడి॥

**14.** కట్ సాంగు :

మాతా । గోమాతా ॥మాతా॥
మాయిలవేలుపువై నీవు మాయింట వెలసినావే ॥మాతా॥
కసవు మేసి భువిపై జనులకు ఒసగుచుందు వమృతమును
మాత । మాయిలవేలుపువై నీవు మాయింట వెలసినావే ॥మాతా॥
బలే సామగరిసా । బెండకాయ
దొండకాయ । దోసకాయ

వంకాయకూర । గోంగూర చట్నీ పాలుపాయసం పప్పుపులుసు॥
దంపుడు బియ్యం నిజముగ వంటికి మేలు
యంత్రమువి[illegible]చెడుతాలు ఆ హుం । ఆ హుం ॥దం॥
రాణి[illegible]। మారాజకుమారి సవారిచేసే । ఘో రాణీ
కల్యాణీ । పంచకల్యాణీ సురతాణి ॥ మేలి పఠ్ఠాణి
పఠ్ఠాణి । పఠాణి ।
నాల్గు సంద్రములు రివ్వునదాటే రామబాణమిదిరా ।
శ్రీరఘు రామ బాణమిదిరా॥
పుణ్యంచేసిన బాబుల్లారా భిక్షమెయ్యండి బాబూ
బలేపాట పాడీ ఆడీ మజాచేసి పోతా
పిల్లా జెల్లా పాడీ పంటా చల్లగా కొల్లగా ॥పుణ్యం॥
సిరీ సంపదా చేకూరాలీ చల్లగా । కొల్లగా
పండగమీదా । పండగలింకా బలే బాగ జరగాలీ
తిరిగివచ్చినప్పుడెల్లా చీరెనాకు యివ్వాలి
తక తకిట తకిట ।
ఝుం ఝుం ఝుం ఝుంకా ।
తకధిమ్మ ధిమ్మనిమ్రోగె ఢంకా గజ్జెల ఢంకా ॥తక॥
రావోయీ బాలా । గోప బాలా । నందబాలా ।
నీ వేణు వూది పాడవోయీ । తననననా ।
చిరుగజ్జెలు ఘులుఘుల్లుమనా రావో॥

**15.** దూరదర్శి :

సన్యాసీ । సుఖీ సంసారీ । దుఃఖీ ॥స॥
సన్యాసికి బెత్తెడు గోచీ సంసారికి చీరల పేచీ
పిల్లా జెల్లా కలిగారంటే మళ్ళీ పెళ్ళీ పేచీ
అప్పులవాళ్ళ పేచీ। వీపంతా తెగవాచీ
యీ పేచీ పూచీ జంటలెందుకు
తారలకోసం తారాడకురా । (అందుకనే) ॥స॥

నా సుందర ముఖారవిందమునకు
తగు సుందరదనయే దొరకక పోయే (ఇంతకీ)
పెళ్ళి కొడుకులా జాబితాలలో
ఉన్నానో మరి లేనో (తెలుసుకోవాలంటే)
దేవుడి చెంతకు పోవాలి । పోవాలంటే చావాలి
చచ్చేవాడికి పెళ్ళెందుకురా ।
తారలకోసం తారాడకురా । (అందుకనే) ॥స॥

16. సుధాకర – కలావతి :

సుధా : జీవనడోలీ । జీవనడోలీ మధుర జీవన కేళీ । యిదే
ప్రేమసుధా వాహిని । ఓ ప్రియా తేలుదమే హాయిగా ॥జీవ॥

కలా : ఓ...నీవే సరంగువి । ప్రేమకేళి డోలికి
ఆనంద వాహినిలో । హాయిసాగి పోవగా॥

సుధా : నీవే చుక్కానివిగ । నడుపు
అదో ప్రేమనగరి । ఓచెలీ చేరుదమే హాయిగా ॥జీవ॥

కలా : పున్నమరేయి । పాలవెన్నెలలో హాయీ
పోనిమ్మా సరాసరి । డోలికా
ఓ మనోహరా – ఓ మనోహరా ।
ఓ ప్రియా తేలుదమే హాయిగా ॥జీవ॥

సుధా : వల పూలగాలి సాగే

కలా : సుమడోలి । ఉయాలూగే
చెలీ చంద్రికా । అదే ప్రేమనగరీ ప్రేమసఖా

సుధా : ప్రేమసఖీ
కలా : ప్రేమసఖా చేరుదమా ?
సుధా: ప్రేమసఖీ చేరుదమే
సు క : ఓ ప్రియా, చేరుదమే హాయిగా॥ ॥జీవ

# తారాగణం

| | | |
|---|---|---|
| సుధాకరుడు | ... | A. నాగేశ్వరరావు |
| ప్రతాపమహారాజు | ... | బలిజేపల్లి |
| దూరదర్శి | ... | శివరావు |
| రాజసింహుడు | ... | రామనాథశాస్త్రి |
| మార్కండేయమహర్షి | ... | డామెర సత్యనారాయణ |
| కోయరాజు | ... | K. V. సుబ్బారావు |
| మంత్రవాది | ... | వంగర వెంకటసుబ్బయ్య |
| మయూరరాజు | ... | ఆదిశేషయ్య |
| రాజసింహుని మంత్రి | ... | S. నాగేశ్వరరావు |
| ప్రతాపుని మంత్రి | ... | C. సుబ్బారావు |

కోయవాళ్లు:—జవ్వాది రామారావు, సింహాచలం, కృష్ణప్ప, వెంకటయ్య, బి. కష్ణయ్య, శ్రీరాములు M. సుబ్బారావు, కృష్ణారావు మొదలైనవారు.

| | | |
|---|---|---|
| కలావతి | ... | భానుమతి |
| చిత్ర | ... | అంజలీ దేవి |
| చంద్రిక | ... | జూనియర్ లక్ష్మిరాజ్యం |
| యక్షిణి | ... | టి. కనకం |
| వసుమతి | ... | విజయలక్ష్మి |
| మాలిని | ... | R. సుబ్బమ్మ |
| వాసంతి | ... | లక్ష్మిదేవి |
| దూరదర్శి తల్లి | ... | గంగారత్నం, |

ఇంకా పద్మ, భ్రమరాంబ, కృష్ణవేణి, శారద, లక్ష్మికాంతం, సుబ్బులు, పుష్పవల్లి, యశోద, రాజ్యం, పాప, కనకం, చిట్టి, మొదలగువారు.

THE B. N. K. PRESS, MADRAS